దాసోజుకు శుభాకాంక్షలు తెలిపిన దాస్యం

దాసోసు శ్రవణ్‌ను సత్కరిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, మార్చి 13 : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి (శాసనసభ్యుల కోటా) దాసోజు శ్రవణ్‌కు పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం కలిసి సత్కరించారు. తెలంగాణ ప్రజల గొంతుకను శాసన మండలిలో శ్రవణ్ బలంగా వినిపిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

నేడు ఎర్రగట్టు జాతర షురూ

హసన్‌పర్తి, మార్చి 13 : ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమవుతాయి. అదే రోజు రాత్రి వేద పండితులు స్వామి వారి కల్యాణం నిర్వహిస్తారు. బ్రహ్మోహత్సవాలు 5 రోజులపాటు కొనసాగనున్నాయి. బ్రహోత్సవాలకు సకల సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకట్రావు తెలిపారు.

నేడు చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం

దామెర, మార్చి 13 : మండలంలోని కోగిల్వాయి చంద్రగిరి చెన్నకేశవస్వామి కల్యాణోత్సవం శుక్రవారం జరుగుతుందని ఆలయ అర్చకుడు దివి వెంకటజోగాచార్యులు గురువారం తెలిపారు. చంద్రగిరి గుట్టల్లో కొలువై ఉన్న కలియుగ దైవమైన శ్రీదేవి, భూదేవి సహిత చెన్నకేశవస్వామి కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

డ్రగ్స్, గంజాయిపై అవగాహన సదస్సు

హసన్‌పర్తి, మార్చి 13 : అనంతసాగర్ శివారులోని ఎస్సార్ యూనివర్సిటీలో విద్యార్థులకు గంజాయి డ్రగ్స్, గుట్కా, మాదక ద్రవ్యాలపై సీఐ చేరాలు, ఎస్సై రవి ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత బృందం గురువారం అవగాహన సదస్సు నిర్వహించింది. డీన్ సుధాకర్, పోలీస్ సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.

రేపటి నుంచి ఒంటిపూట బడులు

హనుమకొండ చౌరస్తా, మార్చి 13 : ఈ నెల 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ స్కూళ్లు ఉదయం 8 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగనున్నాయి. ఏప్రిల్ 23వ తేదీ వరకు స్కూళ్లలో ఈ టైమింగ్స్ కొనసాగుతాయి. టెన్త్ పరీక్షలు జరిగే స్కూళ్లల్లో మాత్రం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు.

డీజీపీని కలిసిన ఎమ్మెల్యే నాయిని

డీజీపీకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నయీంనగర్, మార్చి 13 : శాంతి భద్రతలు, ట్రాఫిక్ సమస్యలపై అదనపు పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం డీజీపీ జితేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. న్యూశాయంపేట, వడ్డేపల్లి పరిధిలో పోలీసు స్టేషన్లు, కేయూసీ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

సప్త జ్యోతిర్లింగ దర్శన స్పెషల్ రైలును సద్వినియోగం చేసుకోవాలి

కాజీపేట, మార్చి 13 : రైల్వే ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న కాజీపేట మీదుగా సప్త జ్యోతిర్లింగ దర్శనం కోసం నడుపనున్న భారత్ గౌరవ్ రైలును యాత్రికులు సద్వినియోగం చేసుకోవాలని ఐఆర్‌సీటీసీ జాయింట్ జనరల్ మేనేజర్ కిశోర్ కోరారు. విజయవాడ రైల్వే స్టేషన్ నుంచి ఏప్రిల్ 8న రాత్రి 9 గంటలకు రైలు ప్రారంభమవుతుందన్నారు. ఖమ్మం, కాజీపేట, సికింద్రాబాద్, నిజామాబాద్, నాందేడ్ మీదుగా ఉజ్జయిని చేరుకుంటుందన్నారు. ఈ ప్రత్యేక రైలు ఉజ్జయిని మహాకాళేశ్వర్, ద్వారకా నాగేశ్వర్, సోమనాథ్, భీమాశంకర్, త్రయంబకేశ్వర్, గృష్ణేశ్వర్ జ్యోతిర్లింగాలను దర్శనం చేయిస్తుందన్నారు. తిరిగి ఈ స్పెషల్ రైలు ఏప్రిల్ 18న బయలుదేరుతుందన్నారు. భోజనం, రవాణా, హోటల్ వసతి ఉంటుందన్నారు. టికెట్ ధరలు నాన్ ఏసీ ఒక్కరికి రూ.20,980, 3 ఏసీ రూ.33,735, 2 ఏసీ రూ.44,375 ఉంటాయన్నారు. పూర్తి వివరాలకు 928030712, 9281030749 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

పది ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ

న్యూశాయంపేట : హంటర్‌రోడ్డులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

న్యూశాయంపేట, మార్చి 13 : ఇంటర్, పదో తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం హంటర్ రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. వార్షిక పరీక్షల సన్నద్ధతపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. భోజనం, మెనూ చార్టును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రంలో జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థినులకు ఆల్ ది బెస్ట్ చెప్పి పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతర పరీక్ష సామగ్రి, హాల్ టికెట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ శైలజ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు స్థల పరిశీలన..

ట్రిపుల్ ఐటీ ఎక్స్‌టెన్షన్ క్యాంపస్ ఏర్పాటుకు ఎల్కతుర్తిలోని ప్రభుత్వ భూములను బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్, హైదరాబాద్ జేఎన్‌టీయూ విశ్రాంత రిజిస్ట్రార్ మంజూర్ హుస్సేన్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేశ్, తహసీల్దార్ జగత్ సింగ్ పరిశీలించారు. అనంతరం వారు కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రావీణ్యను కలిసి భూమి వివరాలు తెలిపారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్..

ఓటరు జాబితా సవరణ, ఇతర అంశాలపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీసీలో జిల్లా నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) విధానం ద్వారా విద్యాబోధనపై విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, డీఈవో వాసంతి పాల్గొన్నారు.

ప్రజలకు హోలీ శుభాకాంక్షలు..

జిల్లా ప్రజలకు కలెక్టర్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ వేడుక ప్రజలందరి జీవితాల్లో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోలీ నిర్వహించుకోవాలని కోరారు.

ప్రమాదకరంగా ప్రధాన రోడ్డు పక్కనే తవ్విన గుంత

రోడ్డు పక్కన తవ్వకాలు

ప్రమాదకరంగా గుంతలు.. ధ్వంసమవుతున్న భగీరథ పైపులైన్

శాయంపేట, మార్చి 13 : ఓ ప్రైవేట్ నెట్‌వర్క్ కంపెనీ రోడ్ల పక్కనే తవ్వకాలు చేపట్టింది. దీంతో ఆ గుంతలు ప్రమాదకరంగా మారాయి. రాత్రి వేళ రోడ్డుపై వేళ్లే వారికి ఇవి కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలున్నట్లు పలువురు 'నమస్తే' దృష్టికి తెచ్చారు. మండలంలోని అప్పయ్యపల్లి, నేరేడుపల్లి, ప్రగతిసింగారం ప్రధాన రహదారి పక్కనే ఓ ప్రైవేట్ కంపెనీ కేబుల్ వేస్తున్నారు. ఎక్స్‌కవేటర్‌తో కొన్ని చోట్ల రోడ్డు పక్కనే గుంతలు తీశారు. అయితే వెంటనే పూడ్చకుండా రోజుల తరబడి ఉంచుతున్నారని, అవి ప్రమాదకరంగా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అలాగే మిషన్‌భగీరథ పైపులు ధ్వంసమై తాగునీటి సరఫరా నిలిచిపోతున్నట్లు చెప్పారు. పంచాయతీ సిబ్బంది పైపుల మరమ్మతులు చేస్తూ ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. తవ్విన గుంతలను వెంటనే పూడ్చాలని, ప్రభుత్వ ఉన్న తాధికారులు దీనిపై దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ముగిసిన ఫాతిమా మాత ఉత్సవాలు

సందేశాన్నిస్తున్న డాక్టర్ ఉడుమల బాల

న్యూశాయంపేట, మార్చి 13 : ప్రపంచ శాంతికి ఫాతిమామాతను ప్రార్థించాలని వరంగల్ మేత్రాసన పీఠాధిపతి బిషప్, విశాఖ అగ్ర పీఠాధిపతిగా ఎంపికైన ఉడుమల బాల పిలుపునిచ్చారు. గురువారం ఫాతిమా కెథడ్రల్ చర్చిలో బిషప్ సమష్టి దివ్యబలి పూజ సమర్పించారు. ఉడుమల బాలను వరంగల్ డయాసిస్ కౌన్సిలర్లు, ఫాతిమా కెథడ్రల్ విచారణ కౌన్సిల్ అధ్యక్షుడు బొక్కా దయాసాగర్, కార్యదర్శి టామీ, ట్రెజరర్ అల్లం ప్రకాశ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, సతీమణి ఫాతిమా మేరి, 49వ డివిజన్ కార్పొరేటర్ మానస- రాంప్రసాద్ సన్మానించారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మడికొండ, మార్చి 13 : వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మడికొండ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ కిషన్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన రాపోలు శ్రీనివాస్, అతడి భార్య రమాదేవి వరంగల్‌కు వెళ్లి తిరుగు ప్రయాణంలో భట్టుపల్లి గ్రామంలోని మూడు చింతల్ వద్ద కూల్‌డ్రింక్ తాగుతున్నారు. ఈ క్రమంలో నంబర్ ప్లేట్‌లేని వాహనం అతి వేగంగా వచ్చి అక్కడే ఉన్న ఆటో సహా శ్రీనివాస్‌ను ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు తరాలపల్లి గ్రామం వద్ద కారును గుర్తించి దామెర మండలం పులుకుర్తి గ్రామానికి చెందిన గుర్రాల దినేశ్‌ను అదుపులోకి తీసుకున్నారని, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సంప్రదాయబద్ధంగా హోలీ వేడుకలు జరుపుకోవాలి

వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

సుబేదారి, మార్చి 13 : సంప్రదాయ పద్ధతిలో హోలీ వేడుకలు జరుపుకోవాలని వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, హోలీ వేడుకల తర్వాత యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లొద్దని సీపీ సూచించారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని సీపీ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఉప్పల్‌లో పట్టుకున్న రేషన్ బియ్యంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు

కమలాపూర్, మార్చి 13 : మండలంలోని ఉప్పల్ గ్రామంలో రేషన్ బియ్యం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం తెలిపారు. గ్రామంలోని మట్ట రమేశ్, మట్ట అశోక్ ఇండ్లల్లో తనిఖీ చేయగా 13.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుబడినట్లు చెప్పారు. బియ్యం విలువ రూ.33,750 ఉంటుందన్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, సీఐ రంజిత్, ఎస్సై దిలీప్ పాల్గొన్నారు.

తాటి చెట్లు నరికిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ఐనవోలు, మార్చి 13 : తాటి చెట్లు నరికిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఓ రైతు తన వ్యవసాయ భూమిలోని సుమారు 50 తాటి చెట్లను నరికాడని ఖిలా వరంగల్ ఎక్సైజ్ శాఖ సీఐకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో ఆగపాటి సదానందం, రఘువంశీ, బొల్లెపల్లి రాజేశ్‌గౌడ్ ఉన్నారు.

చేనేత సంఘం వద్ద మాట్లాడుతున్న పద్మశాలి సంఘం రాష్ట్ర నేతలు

50 ఏండ్లు నిండిన పద్మశాలీలకు పింఛన్లు ఇవ్వాలి

శాయంపేట, మార్చి 13 : రాష్ట్రంలో 50 ఏండ్లు నిండిన పద్మశాలి కులస్తులకు చేనేత పింఛన్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి అంత్యోదయ కార్డులు ఇవ్వాలని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల నరేందర్ అన్నారు. శాయంపేటలోని చేనేత పారిశ్రామిక సంఘంలో గురువారం సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజగోపాల్ మాట్లాడుతూ.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అఖిల భారత పద్మశాలి సంఘాన్ని 1921లో స్థాపించాడని, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన త్యాగధనుడని కొనియాడారు. తెలంగాణ ఉపాధ్యక్షుడు వెంగళ వేణుగోపాల్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దిడ్డి రమేశ్‌ను సన్మానించారు. అనంతరం మండల కన్వీనర్‌గా వంగర సాంబయ్య, కో కన్వీనర్లుగా పత్తి శ్రీనివాస్, బాసాని సాయితేజను నియమించారు. సమావేశంలో గ్రామ అధ్యక్షుడు బాసాని ప్రకాశ్ పాల్గొన్నారు.

ఉత్తమ ర్యాంకులు సాధించిన ఉద్యోగులకు సన్మానం

వరంగల్, మార్చి 13 : ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఉద్యోగులను సన్మానించారు. ఖిలావరంగల్ తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న వాసిరెడ్డి రమ్య 2023లో సెప్టెంబర్‌లో నిర్వహించిన టీజీపీఎస్‌సీ పరీక్షలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు. ఆమెకు వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జూనియర్ లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చింది. తహసీల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బిల్లా శ్రావణి గ్రూప్-2 ఫలితాల్లో స్టేట్ 10 ర్యాంక్ సాధించారు. మహిళా కేటగిరిలో స్టేట్ 6వ ర్యాంక్ సాధించారు. వీరిని ఖిలా వరంగల్ తహసీల్ కార్యాలయ ఉద్యోగులు సన్మానించారు.

21న కవి సమ్మేళనం

హనుమకొండ చౌరస్తా, మార్చి 13 : ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ప్రపంచ శాంతి పండుగ సంస్థ ఆధ్వర్యంలో బహు భాషా కవి సమ్మేళనాన్ని ఈ నెల 21న హనుమకొండ అశోక కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహిస్తున్నట్లు సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ మహ్మద్ సిరాజుద్దీన్ తెలిపారు. గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తెలుగు, ఉర్దూ, హిందీ అండ్ ఇంగ్లిష్ భాషలకు చెందిన 25 లైన్లకు మించని కవితలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19న 3 గంటల్లోగా వచ్చే కవులకు మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 9848893198, 9010785305, 7981622151, 9949 710085 నంబర్లలో సంప్రదించాలని కోరారు. సమావేశంలో ప్రపంచ శాంతి పండుగ సంస్థ సభ్యుడు, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ సురేశ్‌లాల్ పాల్గొన్నారు.

'యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలి'

హనుమకొండ చౌరస్తా, మార్చి 13 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. గురువారం యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో డాక్టర్ శ్రీధర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి సక్రమంగా నిధులు కేటాయించలేదు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో 20 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని, 12 యూనివర్సిటీలకు బ్లాక్‌గ్రాంట్ రూ.1700 కోట్ల రూపాయలు కేటాయించాలని, ప్రగతిపద్దు కింద మరో రూ.5 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ.180 కోట్ల బ్లాక్ గ్రాండ్ ఇవ్వాలని, ప్రగతి పద్దు కింద మరో రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్చాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, దాసు, సదానందం, దేవేంద్రచారి, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీ మొదటిప్రిన్సిపాల్ సుబ్బారావుకు నివాళి

సుబ్బారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి

హనుమకొండ చౌరస్తా, మార్చి 13 : కవి విమర్శకుడు, జాతీయవాది ఆర్ట్స్ కాలేజీ మొట్టమొదటి ప్రిన్సిపాల్ ఆచార్య రాయపోలు సుబ్బారావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ జ్యోతి పూలవేసి నివాళులర్పించారు. రాయపోలు సుబ్బారావు 1948లో ఆర్ట్స్ కాలేజీ మొదటి ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారని, ఆయన గొప్ప కవి, విమర్శకుడు అని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. తెలుగు విభాగాధిపతి సదాశివ, ప్రవీణ్, రాజు మాట్లాడుతూ.. తల్లిబిడ్డల ప్రేమను గొప్పగా చూపిస్తూ రచనలు చేసిన వ్యక్తి రాయపోలు సుబ్బారావు అని అన్నారు. కార్యక్రమంలో ఆదిరెడ్డి, హరికుమార్ పాల్గొన్నారు.

రైలు కిందపడి రైల్వే కార్మికుడి ఆత్మహత్య

రాజు (ఫైల్)

కాజీపేట, మార్చి 13 : పెద్ద కుమారుడి వివాహం కావడం లేదని మానసికంగా కుంగిపోయిన ఓ రైల్వే కార్మికుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం జరిగింది. కాజీపేట జీఆర్పీ ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. కడిపికొండకు చెందిన మూల రాజు (55) డీజిల్ లోకో షెడ్డులో టెక్నిషియన్-1గా విధులు నిర్వర్తించేవాడు. రాజుకు భార్య శ్రీలత, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్నకుమారుడు, కూతురి వివాహాలు జరిగాయి. కానీ పెద్దకుమారుడికి వివాహం కాలేదు. పెద్ద కుమారుడికి అమ్మాయిని ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో రాజు మానసికంగా కుంగి పోయాడు. డ్యూటీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వచ్చి షెడ్డు సమీపంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్ట్‌మార్టం అనంతరం బంధువులకు అప్పగించామని చెప్పారు.

సమానత్వంతోనే మహిళా సాధికారత

సమావేశంలో మాట్లాడుతున్న క్షమాదేశ్ పాండే

సరకాల, మార్చి 13 : సమానత్వంతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎఫ్‌జే ఫంక్షన్ హాల్‌లో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ జనాభాలో 50శాతం ఉన్న మహిళలకు ఉద్యోగ, రాజకీయ, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలన్నారు. అనంతరం ఏసీపీ సతీశ్‌బాబు మాట్లాడుతూ.. పోలీసు శాఖ మహిళల రక్షణ, సహాయం కోసం నిరంతరం పని చేస్తుందన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి దామోదర్, ఇందిర, రవీందర్, శ్రీలత, మెప్మా ఏడీఎంసీ సతీశ్, సఖీ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, భారతి పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని కాంగ్రెస్ నాయకులు

అధికారులకు అవకాశం ఇవ్వకుండా అభివృద్ధి పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమేశ్

ఆత్మకూరు, మార్చి 13 : కాంగ్రెస్ నాయకులే గ్రామాల్లో హల్‌చల్ చేస్తూ సీసీ రోడ్ల పనులు ప్రారంభిస్తున్నారు. మండలంలోని పెంచికలపేటలో గురువారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కమలాపురం రమేశ్ సీసీ రోడ్డు పనులు ప్రారంభించాడు. అధికారులను పక్కకు నెట్టి కాంగ్రెస్ నాయకులు పనులు ప్రారంభించడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అలాగే అవసరం ఉన్న దగ్గర సీసీ రోడ్డు వేయకుండా, కాంగ్రెస్ నాయకుల ఇళ్లు ఉన్న వైపు వేసుకుంటున్నారని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే గండ్రపై ఆరోపణలు మానుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

శాయంపేట, మార్చి 13 : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై కాంగ్రెస్ నేతలు చేసిన ఆరోపణలను నిరూపించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రాంశెట్టి లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి అన్నారు. శాయంపేట జీపీ ఆవరణలో గురువారం వారు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గండ్ర చలివాగులో చేపల వ్యాపారం చేశారని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు నిరూపించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలో చలివాగులో కోట్లాది రూపాయల చేప పిల్లలను పోసి మత్స్యకార్మికులకు ఉపాధి కల్పించింది నిజం కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చలివాగు అభివృద్ధికి రూ.10.26 కోట్లు కేటాయించారన్నారు. హైదరాబాదులో జరిగిన రివ్యూ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే చలివాగుపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, నాయకులు మారెపల్లి మోహన్, టౌన్ అధ్యక్షుడు గాజె రాజేందర్ పాల్గొన్నారు.

మడికొండలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు

మడికొండ, మార్చి 13 : మడికొండ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ వేణుగోపాలచారి ఆధ్వర్యంలో గురువారం లోకల్ కోర్టు నిర్వహించారు. కార్యక్రమంలో టెక్నికల్ మెంబర్ రమేశ్, ఫైనాన్స్ మెంబర్ చరణ్‌దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్, హనుమకొండ టౌన్ డీఈ సాంబా రెడ్డి కాజీపేట ఏడీఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం

★ హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్ర: సెల్: 9348199922.
NTW-332339

PLOT FOR SALE

★ జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.
NT-330714

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసింగిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తహసీల్దార్‌కు పరిస్థితులు వివరిస్తున్న నాయకులు

కార్మిక భవనం కూల్చి వేతపై విచారణ

పోచమ్మమైదాన్, మార్చి 13 : అజంజాహి మిల్లు కార్మిక భవనం కూల్చివేతపై జాతీయ ఎస్సీ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం విచారణ ప్రారంభించారు. పలువురు నాయకులు, కార్మికులు కలిసి ఆనాటి కార్మిక భవనానికి సంబంధించిన ఆధారాలను వరంగల్ తహసీల్దార్ ఎండీ ఇక్బాల్‌కు అందజేశారు. ఏజే మిల్లు కార్మిక భవనం స్థలం ఆక్రమణపై గతంలో వర్కర్స్ యూనియన్ నాయకులు, దళిత కార్మికులు జాతీయ ఏస్సీ కమిషన్‌కు దర